# కల్లూరులో గ్యాస్ అక్రమ దందా..!



-కేజీ 250 రూపాయలు
-అడ్డాగా మారిన ఎన్ఎస్పి
-ఇదే అదునుగా గ్రామాల్లో కూడా..

2 లో

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 01 | ఆగస్టు | 2026
పేజీలు : 8

# గోదావరి ఉగ్రరూపం

## భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ





- 49 అడుగులకు చేరిన వరదనీరు
- అర్ధరాత్రికి 52 అడుగులకు చేరే అవకాశం
- మూసుకుపోయిన రహదారులు
- అప్రమత్తమైన అధికారులు
- గోదావరి ఇసుక ర్యాంపులో చిక్కుకుపోయిన కూలీలు, లారీ డ్రైవర్లను రక్షించిన అధికారులు
- ఇసుక ర్యాంపులోనే 40 లారీలు
- వరద పెరిగితే కొట్టుకుపోయే ప్రమాదం

**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాలుస్తోంది. కడపటి వార్తలు అందేనాటికి గోదావరి నీటి మట్టం 47 అడుగులకు చేరుకుంది. 1144645 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతోంది. దీంతో అధికారులు రెండో ప్రమాదహెచ్చరిక జారీ చేశారు. ఈ వరద ప్రవాహం మరింత పెరిగిన అర్ధరాత్రికి 52 అడుగల వరకు చేరుకునే అవకాశం ఉందని కేంద్ర జలవనరుల సంఘం అధికారులు తెలిపారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరికి వరద పోటెత్తింది. ఛత్తీస్‌గఢ్ కురుస్తున్న వర్షాలకు తెలంగాణలోని చర్ల మండలంలో గల తారిపేరు ప్రాజెక్టులోకి భారీ వర్షపు నీరు వచ్చి చేరడంతో అధికారులు తాలిపేరు గేట్లు

మిగతా 2లో..

## ఓసి 2 డిప్ సైడ్ బ్లాక్‌ను

# సింగరేణికి అప్పగించాలి




-ఎఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో మణుగూరులో భారీ ఆందోళన, రాస్తారోకో
-పోలీసుల జోక్యంతో ఆందోళన విరమణ

**ప్రజాపక్షం/మణుగూరు:** డిప్ సైడ్ బ్లాక్ సింగరేణి కేటాయించకపోతే ఊరుకునేది లేదనీ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అవసరమైతే రాష్ట్రవ్యాప్త ఆందోళనకు శ్రీకారం చుడతామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, కార్యదర్శి కొరిమి రాజకుమార్, అదనపు డిప్యూటీ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య హెచ్చరించారు. శుక్రవారం మణుగూరు ప్రధాన రహదారి మీద సిపిఐ కార్యాలయం ఎదుట సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) సిపిఐ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున జెండాలు చేత పట్టుకొని

మిగతా 2లో..

# ఏజెన్సీ ప్రాంతాల వికాసానికి సమగ్ర కృషి



- మౌలిక వసతులు, రవాణా మెరుగుదలపై ప్రత్యేక దృష్టి
- ప్రణాళికాబద్ధంగా హైలెవల్ వంతెన నిర్మాణం పూర్తి చేస్తాం
- ప్రజల అవసరాలు సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత
- కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర వికాసానికి మౌళిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని హేమచంద్రాపురంఅనిశెట్టిపల్లి గ్రామాల మధ్య గల ముర్రేడు వాగుపై రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన హై లెవల్ బ్రిడ్జీ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రేగళ్ల ప్రాంతంలోని మున్యాతండా పెద్ద తండా గ్రామాల మధ్య గంగమ్మ గుడి వాగుపై రూ.1.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించబోయే మరో హై లెవల్ వంతెన నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఎంఎల్ఏ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామీణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడం, గ్రామాల మధ్య

మిగతా 2లో..

# గోదావరి ఉగ్రరూపం





(మొదటిపేజీ తరువాయి)
ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. గడిచిన రెండు రోజులుగా తాలిపేరు నుండి సుమారు 2 లక్షల క్యూసెక్కుల నీరు గోదావరిలో కలిసింది. ఎగువన వరద ప్రవాహం ఉండటంతో మరింతగా వరద పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గోదావరి భద్రాచలం వద్ద 53 అడుగులకు చేరుకుంటే చివరి ప్రమాదహెచ్చరికను జారీ చేస్తారు. ఇదిలా ఉండగా ఎగువ ప్రాంతాలు చాలా వరకు జలమయం అవుతున్నాయి. దుమ్ముగూడెం మండలంలోని సున్నంబట్టి, తూరుబాక ప్రాంతాల్లో గోదావరి వరదనీరు ప్రధాన రహదారిపైకి చేరుకోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గోదావరి 51 అడుగులకు చేరుకుంటే దుమ్ముగూడెం మండంలోని గంగోలు, బూర్గంపాడు మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం భద్రాచలం సమీపంలోని ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతం ఎటపాక, గుండాల ప్రధానరహదార్లపైకి నీరు చేరుతుంది. గోదావరి వరద తాకిడి మరింత పెరిగితే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించనున్నారు. ఇప్పటికే ఒకట్రెండు కుటుంబాలను దుమ్ముగూడెం మండలంలోని మంగవాయి బాడువ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించడంతో పాటు వరదల వల్ల ఎలాంటి ప్రాణ ఆస్థి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**వరద పరిస్థితి పరిశీలన...**

భద్రాచలంవద్ద గోదావరి ఉధృతి పరిస్థితిని ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ అంకిత్ ఎస్‌పి రోహిత్ రాజ్ సబ్ కలెక్టర్ మ్రినాళ్ శ్రేష్ఠ తదితరులు పరిశీలించారు. గోదావరి నీరు స్లూయిస్‌ల ద్వారా పట్టణంలోని ప్రవేశించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు చేరితో మోటార్ల ద్వారా నీటిని ఎత్తినదిలోనికి పోయాలని చెప్పారు. అధికారులంతా క్షేత్రస్థాయిలో ఉండి విధులు నిర్వహించాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

**గోదావరిలో చిక్కుకుపోయిన ఇసుక ర్యాపు కూలీలు, లారీ డ్రైవర్లు...**

చర్ల మండలం వీరాపురం ఇసుక ర్యాంపు కూలీలు, ఇసుక లారీల డ్రైవర్లు గోదావరిలో చిక్కుకుపోయారు. ఒక్కసారిగా గోదావరి వరద ర్యాంపును చుట్టుముట్టడంతో భయాందోళనకు గురి కావడంతో రెవెన్యూ, పోలీస్ అధికారులు ఐదు గంటల పాటు శ్రమించి జేసిబిల సహాయంతో వారిని రక్షించారు. ఎన్ఎండిసి అధికారులు ఇసుక సైట్ తెరిచి ఉంచడంతో లారీలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నట్లు తెలుస్తోంది. గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తుంటే అధికారులకు సోయి లేకుండా పోయిందని పలువురు విమర్శిస్తున్నారు. కూలీలు, లారీల డ్రైవర్లు బయటపడ్డప్పటికీ సుమారు 40 లారీల వరకు ఇసుక ర్యాంపులోనే ఉన్నాయి. గోదావరి వరద మరింత పెరిగితే ఆ లారీలు మొత్తం గోదావరిలో కొట్టుకుపోయే, ఇసుకలో కూరుకుపోయే ప్రమాముంది.

# ఓసి 2 డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికి అప్పగించాలి

(మొదటిపేజీ తరువాయి) సేవ్ మణుగూరు, ఓసి టు డిప్ సైడ్ బ్లాక్ సింగరేణి కేటాయించాలి నినాదంతో పెద్ద ఎత్తున ప్రధాన రహదారి రోడ్ మీద ఆందోళన నిర్వహించారు. భారీగా ట్రాఫిక్ స్తంభించడంతో మణుగూరు సిఐ నాగబాబు, ఎస్ఐ పోలీసులు రాస్తారోకో జరిగే ప్రాంతానికి వచ్చి ఆందోళన విరమించాలని ట్రాఫిక్ విపరీతంగా జామ్ అయిందని చెప్పడంతో నాయకులు సస్యమెర అనడంతో పోలీసులు బలవంతంగా నాయకులను లాగేశారు. దీంతో నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సిపిఐ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజకుమార్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మిరియాల రంగయ్య మాట్లాడుతూ ఓసి టు డిప్ సైడ్ బ్లాక్ ను సింగరేణి కాకుండా జెన్కోకు అప్ప చెప్పాలని ప్రభుత్వం చూస్తుందని, దీనివలన సింగరేణి కార్మికులు పూర్తిస్థాయిలో నష్టపోయే ప్రమాదం ఉందని, సింగరేణి కేటాయిస్తే సింగరేణి ద్వారా జెన్కో కిబొగ్గు సప్లై చేసుకోవచ్చని, దీనివలన కార్మికులకు ఉపయోగకరంగా ఉంటుందని ఈ ప్రాంతంలో డిసైడ్ బ్లాక్ సింగరేణి కేటాయిస్తే సింగరేణి 10 సంవత్సరాల మనుగడ కొనసాగుతుందని, దీని వలన ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి సింగరేణి కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులు ,లారీ ఓనర్స్, లారీ డ్రైవర్స్, గుమస్తాలు ,బొగ్గు ముఠా కార్మికులు ,ఇలా ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు పదివేల కుటుంబాలు దీని మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని, 51 శాతం రాష్ట్రంలో వాటా, కేంద్రంలో 49 శాతం వాటా ఉన్న సింగరేణి బ్లాక్ లను ఎందుకు దీనిని ప్రైవేటు అప్పజెప్పాలని ప్రయత్నం చేస్తున్నారని, కేవలం కమిషన్లకు కక్కుర్తి పడి ఇయ్యాల సింగరేణి బ్లాకులను ప్రైవేటుపరం చేయాలని చూస్తున్నారని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి కొంగుబంగారమైన సింగరేణి నీ నేడు బ్లాకులను ప్రైవేటుపరం చేస్తే భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారుతుందని ముఖ్యమంత్రి దీనిపై దృష్టి సారించాలని ఓసి టు డిఎప్ సైడ్ బ్లాక్ ను సింగరేణికి అప్పజెప్పాలని జెన్కోకు అప్ప చెప్తే చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకారం చూస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలనీ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రామ్ గోపాల్, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, ఎడారి రమేష్, సోందే కుటుంబరావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామ నరసయ్య, మేకల ఈశ్వర్, అదెర్ల సురేందర్, ఇమాముద్దీన్, శనిగరపు కుమారస్వామి, ఆవుల నాగరాజు, సాయి, కిషోర్ బాబు, యాకూబ్ శివయ్య, సందీప్, కందిమల్ల రామయ్య,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, పట్టణ సహాయ కార్యదర్శిలు తోట రమేష్, చింతల దశరథం, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, ఎస్ కే సర్వర్, ఎస్ డి ఓమర్, సర్పంచ్ చీడం ఉషారాణి ,ఉపసర్పంచ్ పులిగల రమేష్, బోలగాని సమ్మక్క, తేనేటి నారాయణ, కొత్తపల్లి సీతారాములు, వార్డు మెంబర్ వజ్రా వెంకటేశ్వర్లు, ఆధార్ల రాములు, మంద కోటి, యాకూబ్, శ్రీకాకుళం, వీరమల్లు, కన్నెబోయిన ప్రసాద్, అడబాల ప్రవీణ్, సంపత్, యాకయ్య, పార్టీ మరియు యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వసతి గృహం ప్రారంభానికి సిద్ధం



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బాలికల వసతి గృహం ప్రారంభానికి అధికారులు శుక్రవారం పరిశీలించారు. తదుపరి సమాచారం జిల్లా కలెక్టర్ కు అందించినట్లు జిల్లా అధికారిని జ్యోతి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుమతి రాగానే కొద్ది రోజుల్లోనే వసతి గృహాన్ని ప్రారంభించి పేద నిరు, పేద, మధ్యతరగతి బాలికలకు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. ఈ వసతి గృహం ప్రారంభం అయితే పెనుబల్లి, కల్లూరు, తల్లాడ తదితర మండల విద్యార్థినీలకు ఎంతో ఉపయోగకారిగా ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ వేముల శేఖర్ తెలిపారు. కల్లూరు లోని ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు మాజీ సర్పంచ్ గృహం లను పరిశీలించి కలెక్టర్ దృష్టికి పంపించినట్లు దాంతోపాటు అనుకూలమైన స్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో భవనాలు అనుకూలంగా ఉన్నట్లు వాటిని ఎంపిక చేయాలని ఆదేశాలు కూడా వచ్చినట్లు సమాచారం. మరో వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తయి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డివిజనల్ అధికారులతో పాటు స్థానిక సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎస్సీ, బీసీ వసతి గృహాలను తనిఖీ చేసి రికార్డు నిర్వహణ పరిసరాల పరిశుభ్రత మౌలిక వసతులు పరిశీలన చేసి సంక్షేమ అధికారులకు పలు సలహాలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వసతి గృహ అధికారి రామకృష్ణ, బీసీ వసతి గృహ అధికారి శివాని, పలువురు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల వికాసానికి సమగ్ర కృషి



(మొదటిపేజీ తరువాయి)
మనుసందానాన్ని పెంచడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. వర్షాకాలంలో వాగులు ఉప్పొంగి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే మారుమూల గ్రామీణ ఏజెన్సీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. మౌళిక సదుపాయాల కల్పనకు నిధులు సమీకరణలో ఎక్కడా రాజీ పడేది లేదని స్పష్టం చేసారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు సత్వర రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, సర్పంచ్ కంగాల అంజలి, మామిళ్ల బాలకృష్ణ, చంద్రగిరి శ్రీనివాస్, ఎంపిడిఓ సుస్మిత, తహశిల్దార్ శిరీష, ఏఇలు రఘురామయ్య, శ్రీకాంత్, బొళ్ల లక్ష్మారెడ్డి, కల్లెం సత్యనారాయణ, తూము చౌదరి, ఏనుగుల అర్జునరావు, జగన్, బలరామ్ నాయక్, ఉపేందర్, పూర్ణ, రాజు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో గ్యాస్ అక్రమ దందా..!

**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రైవేటు వ్యక్తులు అక్రమ దందా చేస్తూ ఒక ఊరికి ఇద్దరు ముగ్గురు బ్లాక్ మార్కెట్ చేసుకొని అమ్మేస్తున్నారు. దాంతో పాటు కల్లూరు లోని ఎన్ఎస్పి క్రాస్ రోడ్ జాతీయ రహదారి ఇరువైపులా కొందరు వ్యక్తులు లారీల డ్రైవర్లకు అమ్మేసుకుంటున్నారు. అదేవిధంగా చెన్నూరు, చిన్న కోరుకోండి,పెద్ద కోరుకొండి తదితర గ్రామాలలో అదనపు ధరలకు విక్రయిస్తున్నారు. ఇప్పటికీ లబ్ధిదారుల పుస్తకాలు గ్రామాల్లో పలువురికి సంబంధించిన గ్యాస్ బుకింగ్ పుస్తకాలు బ్లాక్ మార్కెట్ నిర్వహణ వారి వద్ద ఉంచుకొని వ్యాపారాలు చేస్తున్నట్లు చర్చలు కొనసాగుతున్నవి. కల్లూరు జాతీయ రహదారి వెంబడి, రాజమండ్రి, విజయవాడ, జంగారెడ్డిగూడెం, హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాల డ్రైవర్లు వారి అవసరాల కోసం భోజనం తయారు చేసుకునేందుకు గ్యాస్ ను ఎంత ధర కైనా కొనుగోలు చేసుకుని వాడుకుంటున్నారు. ఈ విధంగా ఆదనపు ధరను సొమ్ము చేసుకుని అదనపు బాదుడుతో అక్రమార్జన చేస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో రెండు మూడు పాయింట్లు పెట్టి గ్రామాల్లో కొందరు వ్యక్తుల అక్రమార్జన చేస్తున్నట్లు చర్చలు కొనసాగుతున్నవి. అక్రమ వ్యాపారులు లారీ డ్రైవర్ల జేబులకు చిల్లు పొడుస్తున్నారు. దీంతో లారీ డ్రైవర్లు మరియు ఇతరులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక లబోదిబోమంటున్నారు. ఈ విషయమై సివిల్ సప్లై డిటిని వివరణ కోరగా పరిశీలించి దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

# ఉద్యోగానికే గాని ఉద్యమానికి విరమణ లేదు..

**ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్**



**ప్రజాపక్షం/మణుగూరుః** ఉద్యోగానికే గాని ఉద్యమానికి విరమణ లేదని ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ వై రాంగోపాల్ 40 సంవత్సరాల 2 నెలల సర్వీస్ పూర్తి చేసి రిటైర్మెంట్ సందర్భంగా పీకే ఓ సీటులో శుక్రవారం ఘనంగా సన్మానం జరిగింది. ఒక బదిలీ కోల్ పిల్లర్ గా ఉద్యోగంలో చేరి ఓవర్ మెన్ గా పదోన్నతి పొందడమే కాకుండా సింగరేణి కాలరిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి యూనియన్ లో ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి ఫిట్ సెక్రటరీగా, బ్రాంచ్ సహాయ కార్యదర్శిగా, బ్రాంచ్ సెక్రటరీగా, సెంట్రల్ సెక్రటరీగా, ఐఎండబ్ల్యూఎఫ్ ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ సభ్యులుగా పదవులు పొంది అవినీతి, పక్షపాతం లేకుండా అనుక్షణం సింగరేణి కార్మికుల న్యాయమైన సమస్యలపై పోరాటం చేస్తూ నికార్సయినా ఎర్రజెండా యూనియన్ నాయకుడిగా మణుగూరు డివిజన్లో పేరు సంపాదించారు. ఉద్యోగ విరమణ సన్మానం సందర్భంగా బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం కామ్రేడ్ వై.రాంగోపాల్‌విమల దంపతులకు ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగ బ్రాంచ్ కార్యదర్శి రాంగోపాల్ మాట్లాడుతూ ఇంత ఘనంగా, చక్కగా, అభిమానంతో, ప్రేమతో, ఆత్మీయత తో సన్మానం చేసిన అందరికీ పేరుపేరున, సహకరించిన మేనేజ్మెంట్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా ఏఐటియూసిఎస్‌సిడబ్ల్యూయూ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ, కామ్రేడ్ కె. రాజ్ కుమార్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య, సెంట్రల్ సెక్రటరీ వీరస్వామి పీకేఓసి పీఓ బస్వొజు శ్రీనివాసాచారి, సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు జంగం మోహన్ రావు, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, టౌన్ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, రాష్ట్ర మహిళా నాయకురాలు నున్నా విజయకుమారి ఏఐటియూసి మండల కార్యదర్శి డి వెంకటేశ్వర్లు ఎస్‌సీడబ్ల్యూయు మణుగూరు, వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.రాం నరసయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, బి సురేందర్ రావు, ఆధర్ల సురేందర్, గోలి గంగాధరరావు, ఆడెపు రాజశేఖర్, ఫిట్ సెక్రటరీలు శనిగరం కుమారస్వామి, బి రవికుమార్, జి శ్రీనివాసరావు, సాయి ప్రకాష్ చారి, సతీష్, శరత్, ఆంథోని రవికుమార్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సుదీప్, నాగుల సతీష్, పాపారావు, జానకి ప్రసాద్, హిమాముద్దీన్ తెన్నేటి నారాయణ, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, కౌన్సిల్ మెంబర్స్, సేఫ్టీ మరియు మైన్స్ కమిటీ మెంబర్స్, ఏరియాలోని అన్ని మైన్స్ కి చెందిన కార్యకర్తలు పీకే ఓ సీటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# గడువు లోపు ఓటరు గణన ఫారాన్ని సమర్పించాలి




**-బిఎల్ఏలు బిఎల్ఓలకు సహకరించాలి**
**-ఎస్ఐఆర్ సమావేశంలో కలెక్టర్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు గణన ఫారాన్ని ఆగస్టు మూడు లోపు తప్పనిసరిగా సమర్పించేలా రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ తో కలిసి కలెక్టర్ దివాకర టిఎస్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతుందన్నారు. 31967మంది మృతి చెందిన ఓటర్లు, 10060 డబుల్ ఎంట్రీలు, 94వేల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లుగా గుర్తించినట్లు తెలిపారు. ఇంకా సుమారు 31వేల మంది ఓటర్లు గణన ప్రక్రియకు స్పందించడం లేదని వీరిలో అధిక సంఖ్యలో ఖమ్మం నగరానికి చెందిన వారు ఉన్నారని తెలిపారు. గణన ఫారాలు పూరించి ఇవ్వని పక్షంలో సంబంధిత ఓటర్ల పేరు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఒకవేళ పేరు ముసాయిదా జాబితాలో లేకపోతే అనంతరం అవసరమైన ధృవపత్రాలతో ఫారం 6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకర్తలు తమ మద్ధతుదారులను చైతన్యపరిచి గడువులోగా గణన ఫారాలు సమర్పించేలా చూడాలని కోరారు. జిల్లాలో సుమారు పది లక్షల గణన ఫారాల్లో 42వేల మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి కాలేదని వారికి భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించేందుకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1460 పోలింగ్ కేంద్రాల్లో 677 కేంద్రాల్లో 100 శాతం గణన ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని 544 కేంద్రాల్లో 95 శాతం, 158 కేంద్రాల్లో 90 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందన్నారు. మిగిలిన పోలింగ్ కేంద్రాల్లో కూడా వంద శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. బూత్ స్థాయి ఏజెంట్లు (బిఎల్ఏలు) క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులకు (బిఎల్వోలు) సహకరించి ప్రతి ఓటరు సరైన వివరాలతో గణన ఫారం సమర్పించేలా చూడాలన్నారు. ఆగస్టు మూడున గణన ఫారాల సమర్పణకు చివరి తేది అని, ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని తెలిపారు. సెప్టెంబర్ తొమ్మిది వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించి అక్టోబర్ ఎనిమిది నాటికి వాటిని పరిష్కరించి అక్టోబరు 12న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం కార్పోరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్వో సిహెచ్ రామ్మూర్తి, ఆర్డీవో శ్రీనివాస్, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో విబి-జి రాంజీ ఉద్యోగుల నిరసన




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సత్తుపల్లి మండలంలోని ఎస్ ఆర్ డి ఎస్ (విబిజి రాం జీ) ఎఫ్ టి ఈ ఉద్యోగులు శుక్రవారం విధులు నిర్వహిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పే స్కేల్ అమలు, పెండింగ్ వేతనాల విడుదలతో పాటు పలు న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఉద్యోగులు మాట్లాడుతూ గత ఏడాది కాలంగా వేతనాలు మూడు నుంచి నాలుగు నెలల ఆలస్యంగా చెల్లిస్తున్నారని, ప్రస్తుతం మూడు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల విద్యా ఫీజులు, ఇంటి అద్దెలు, విద్యుత్ బిల్లులు, బ్యాంకు ఈఎంఐలు చెల్లించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు.ముఖ్యమంత్రి ప్రకటించిన పే స్కేల్ అమలు ఇప్పటికీ కార్యరూపం దాల్చకపోవడం నిరాశ కలిగిస్తోందన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించడం, మూడు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయడం, క్యాడర్ స్ట్రెంత్ ఖరారు, పదోన్నతులు, బదిలీలు, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ పాలసీ అమలు చేయాలని కోరారు. తమ డిమాండ్లను ఆగస్టు 15 లోపు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆగస్టు 16 నుంచి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఆందోళనలు, సహాయ నిరాకరణ, అవసరమైతే సమ్మె చేపట్టనున్నట్లు ఉద్యోగులు హెచ్చరించారు.

# ఉద్యమకారుడు పెద్ది మృతి అత్యంత విషాదకరం

**మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రగాఢ సంతాపం**

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆత్మీయ మిత్రుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి, విషాదానికి గురిచేసిందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ఆయన ఆరోగ్యంగా కోలుకుని తిరిగి వస్తారనే ఆశతో అందరం ఎదురుచూశామని, కానీ ఆయన ఇక మన మధ్య లేరన్న వార్త ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి కీలక పాత్ర పోషించారని, ఉద్యమ స్ఫూర్తిని జీవితాంతం నిలబెట్టిన నిజమైన పోరాట యోధుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ సమాజానికి, ఉద్యమ సహచరులకు తీరని లోటని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. ఆయన చూపిన సేవా మార్గం, ఉద్యమ నిబద్ధత, నిరాడంబర వ్యక్తిత్వం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.



# హైదరాబాద్‌లో మున్సిపల్ కౌన్సిలర్ల శిక్షణకు వైరా ప్రతినిధుల హాజరు

**ప్రజాపక్షం/వైరా:** హైదరాబాద్‌లో గచ్చిబౌలిలో ఉన్న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లకు నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి వైరా మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ కట్ల సంతోష్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ నిమ్మతోట శ్రావణి, 16వ వార్డు కౌన్సిలర్ రాచబంటి బలరామయ్య, 17వ వార్డు కౌన్సిలర్ బత్తుల సుమతి, 18వ వార్డు కౌన్సిలర్ గోరంట్ల శ్రీదేవి, వైరా మున్సిపాలిటీ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ బండారు వెంకట్రావు పాల్గొన్నారు. శిక్షణలో మున్సిపల్ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్ల విధులు, బాధ్యతలు, తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమృత్, స్వచ్ఛ భారత్ మిషన్ వంటి పథకాల అమలు, మున్సిపాలిటీలకు అందే నిధుల వినియోగం, పట్టణాభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో



తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ కె.శ్రీదేవి, జాయింట్ డైరెక్టర్లు మమత, సంధ్య, తదితర అధికారులు పాల్గొని శిక్షణ అందించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు పట్టణ పాలనలో మరింత సమర్ధవంతంగా పనిచేసేందుకు అవసరమైన మార్గదర్శకాలు పొందారు.

# ఆదర్శ కమ్యూనిస్టు ముత్తయ్య



**ప్రజాపక్షం/చింతకాని :** సిపిఐ నాయకులు బస్వాపురం గ్రామానికి చెందిన బుర్ర ముత్తయ్య శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ బస్వాపురం చేరుకొని ముత్తయ్య మృత దేహంపై పార్టీ జెండా కప్పి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ ముత్తయ్య బ్రతికినంతకాలం ఎర్రజెండా ని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు.ముత్తయ్య కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుం దన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, గ్రామ సర్పంచ్ ఆవుల నర్సింహారావు, శాఖ కార్యదర్శి నర్సింహారావు, ఉప సర్పంచ్ చంద్రకాని నర్సింహారావు, నాయకులు యాలాద్రి, సాల్మన్ రాజ్ పాల్గొన్నారు.

# ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2026 27 విద్యా సంవత్సరానికి యంపిసి గ్రూపులో ఖాళీగా ఉన్న ఐదు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ వై. లత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి మార్కుల ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని అర్హత కలిగిన విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు కెజిబివి రఘునాథపాలెం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ను సంప్రదించాలన్నారు.

# సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/మధిర:** మధిర మున్సిపాలిటీ పరిధి లోని మడుపల్లి 5,6,7 వార్డుల్లో అండర్ అండ్ సెంటర్ డ్రైనేజీ రోడ్డుకు సిమెంటు రోడ్డు వేసేందుకు శంకుస్థాపన చేశారు. కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ పిల్లి సునీత, కాంగ్రేస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శిక్షణా తరగతుల్లో వార్డు కౌన్సిలర్లు



**ప్రజాపక్షం/మధిర:** హైదరాబాద్‌లో ఈఎస్ఐలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధనకుమార్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. స్థానిక సంస్థల పాలన, పట్టణాభివృద్ధి, ప్రజాసేవల మెరుగుదల, మున్సిపల్ పరిపాలనలో ఆధునిక విధానాలపై నిపుణులు అవగాహన కల్పించారు. శిక్షణలో పొందిన అనుభవాన్ని మధిర పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవల అందజేతలో వినియోగిస్తామని వారు తెలిపారు.

# మల్లన్నపాలెంలో 100శాతం ఎస్ఐఆర్ పూర్తి



**ప్రజాపక్షం/ముదిగొండ:** మండలంలోని మల్లన్నపాలెం గ్రామంలో బూత్ చం.33లో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ(ఎస్ఐఆర్) 100శాతం పూర్తయినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. బీఎల్‌వో ఎలగాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేశామని, మండల కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచి చిలకల రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ నాగహుస్సేన్ ఖాన్, ఉపాధ్యక్షుడు ఏనబోయిన ముత్తయ్య, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు చిలకల ఉపేందర్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ పూర్తయ్యే వరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపూడి బుచ్చిరామయ్య, నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇంఛార్జి మల్లెల అజయ్, మండల ఇంఛార్జి భూక్య ధర్మానాయక్, క్లస్టర్ ఇన్‌ఛార్జి పొదిల గోపీచంద్ గ్రామంలో బీఎల్‌వో, బీఎల్ఓలు సమన్వయంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్ట్ సేవలు అభినందనీయం

**-వీఎం బంజర్ ఎస్ఐ వెంకటేష్**



**ప్రజాపక్షం/పెనుబల్లి:** పెనుబల్లి మండలం రంగారావు బంజరు గ్రామానికి చెందిన నడవలేని స్థితిలో ఉన్న ముగ్గురు నిరుపేద వికలాంగుల గురించి తెలుసుకొని జోనేబోయిన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్టీ ను నడిపిస్తున్న మండాలపాడు గ్రామానికి చెందిన జోనేబోయిన అన్నపూర్ణ 20 వేల రూపాయలు విలువగల మూడు వీల్ చైర్ లను వితరణగా అందించారు. వాటిని వీఎం బంజరు యస్ఐ వెంకటేష్ శుక్రవారం గ్రామంలో వున్న వికలాంగులకు అందచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్నపూర్ణ ఒక వికలాంగురాలై అయ్యి వుండి కూడా తనకు వున్నదానిలో నిరుపేదల వికలాంగులు అని తెలిస్తే చాలు సాయం చేయడానికి వెనకాడదు అని, జోనెబోయిన చారిటబుల్ ద్వారా వీల్ చైర్ లు ట్రై సైకిల్స్ పంపిణి చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో యడ్ల బంజర్ సర్పంచ్ రాజిన్ని రాంబాబు, అంగన్వాడీ టీచర్ తిరుపతమ్మ, నాని తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఉద్యోగుల పెన్ డౌన్.. షట్ డౌన్ నిరసన




**ప్రజాపక్షం/బూర్గంపాడు:** వీబీ జీ రామ్ జీ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న ఉద్యోగులకు పే స్కేల్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు పెన్ డౌన్, షట్ డౌన్ నిరసన చేపట్టారు. రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేపీసీ పిలుపు మేరకు శుక్రవారం బూర్గంపాడు ఉపాధి హామీ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసనలో ఉద్యోగులు మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న తమకు తగిన వేతన శ్రేణి లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఏపీవో విజయలక్ష్మీ, ఈసీ వెంకట్, టీఏలు వెంకటలక్ష్మీ, స్వాతి, సుమ, మహ్మద్ అలీ, కంప్యూటర్ ఆపరేటర్స్ పార్థసారథి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పాయం కామరాజు కన్నుమూత



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండలం రామానుజవరం, తిర్లాపురం గ్రామాల మాజీ సర్పంచ్ పాయం కామరాజు అనారోగ్యంతో శుక్రవారం హైద్రాబాద్‌లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, సిపిఐ పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పాయం కామరాజు సిపిఐ పార్టీ తరపున ప్రజాసేవలో విశేష గుర్తింపు పొందారు. ఉమ్మడి రామానుజవరం మేజర్ గ్రామపంచాయితీకి రెండు పర్యాయాలు సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ అభివృద్ధికి కృషిచేశారు.

## విద్యార్థులకు తక్షణమే యూనిఫామ్స్ అందజేయాలి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్ అందజే చేయాలని చెప్పి అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నాయకులు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రారంభమై దాదాపు 45 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేయకపోవడం ఏంటని చెప్పి రాష్ట్ర ప్రభుత్వాన్ని స్పందించారు. అదే విధంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, తక్షణమే యూనిఫామ్స్ అందజేయాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు గుగులోతు అనిల్, కుమార్ బానోతు బాలాజీ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** భద్రాద్రి జిల్లాలో రేగా కాంతారావుకి వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేక చిల్లర రాజకీయాలు చేస్తు తప్పుడు కేసులు బనాయిస్తున్నారని జూలూరుపాడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చాపలమడుగు రాంమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాంమూర్తి మాట్లాడుతూ. ఒక ఆదివాసి బిడ్డ ఉపాధ్యాయ స్థాయి నుంచి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రేగా కాంతారావు ఎదగడాన్ని చూసి జీర్ణించుకోలేక రాజకీయంగా ఎదురుకోలేక తప్పుడు కేసులతో వ్యక్తిగత ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ అసత్య ప్రచారాల వెనుక ఉన్న వాళ్ళని అదేవిధంగా చేపించిన వాళ్లని త్వరలోనే బయటికి లాగే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

## రాంజీ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**ప్రజాపక్షం/కారేపల్లి:** భాగ్యనగర్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుగులోత్ రాంజీ ఆకస్మిక మృతి తీవ్ర విషాదకరమని భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు. రాంజీ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన మాట్లాడుతూ పార్టీ పిలుపునకు ఎల్లప్పుడూ ముందుండే కార్యకర్తగా రాంజీ సేవలు మరువలేనివని అన్నారు. గత పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యుడు గాంధీ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుగులోత్ భీముడు నాయక్, భగవాన్ దాస్, బాబు, రాంబాబు, హరిదాస్, వీరన్న, భీముడు, హనుమా, కళ్యాణ్, రాకేష్, రాందాస్, సాయి పాల్గొన్నారు.

# పీకే ఓసీ డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణికే కేటాయించాలి

**-మా పోరాటం ఇంకా ఉధృతం చేస్తాం**
**-ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**




**ప్రజాపక్షం/మణుగూరు:** సింగరేణి భవిష్యత్తే మణుగూరుకి ప్రదానం అని పీకే ఓసి టు బొగ్గు బ్లాక్ ను సింగరేణికి కేటాయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సింగరేణి భవిష్యత్ అని ఒకవైపు ప్రకటిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరోవైపు పీకే ఓసీ డీప్ సైడ్ బ్లాకును జెన్‌కోకి దొడ్డి దారిన అప్పగించాలని చేస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. సింగరేణి, జెన్కో రెండు ప్రభుత్వ సంస్థలే ఐనప్పటికి జెన్కో పై రాష్ట్ర ప్రభుత్వం ప్రేమ కురిపించడం సింగరేణిని సవితి తల్లి బిడ్డలా చూస్తుందని వాసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ గతం టి ఆర్ స్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దొందు దొందే అని సింగరేణి కి రావలిసిన 56వెల కోట్ల (బకాయి) చెల్లిచకుండా కాలయాపన చెయ్యడం సింగరేణి కేటాయించాల్సిన బొగ్గు బ్లాకులను ఎవరి పడితే వారికి కట్టబెట్టం వెనుక సింగరేణి ని నాశనం చేయాలని చూస్తున్నారని అన్నారు.మణుగూరు బండారుగూడెం సీపీఐ ఆఫీస్ చౌరస్తాలో ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో పీకే ఓసీ డీప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. వేలాది మంది కార్మికులు, ప్రజలు స్వచ్చందంగా పాల్గొని సేవ్ సింగరేణి సేవ్ మణుగూరు నినాదాలతో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మణుగూరు ఉనికికి మనుగడకి భవిష్యత్తుకి ఇక్కడి ప్రజల మనోభావాలను ఆకాంక్షను కోరికను డిమాండ్ ను పట్టింపు లేకుండా ఉద్యమాలను అణిచివేయాలని చూస్తే పోరాటం ఇంకింత ఉధృతం చేస్తామని సిపిఐ ఏఐటియుసి మరియు ఇతర రాజకీయ పార్టీలను యూనియన్లను విద్యార్థి యువజన మహిళ సంఘాలను కలుపుకొని పోరాటం చేస్తామని ఈ పోరాటం మణుగూరు జీవన్మరణ సమస్యగా మారిందని అన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న ఉద్యమాన్ని అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వందలాది మంది పోలీసులను మోహరించి ధర్నాను భగ్నం చేయడం అత్యంత దురదృష్టకరమని నాయకులు మండిపడ్డారు. ప్రజలగొంతును పోలీసులతో అణచివేయాలని ప్రయత్నిస్తే ఉద్యమాలు ఆగవని, మరింత ఉధృతమవుతాయని హెచ్చరించారు. సింగరేణిని బలహీనపరిచే నిర్ణయన్ని ఏఐటీయూసీ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని స్పష్టం చేశారు. మా బొగ్గు గనులు మా సింగరేణికే ఇవ్వాలి. నీరుద్యోగు లకు కార్మికులకే బొగ్గు తెలంగాణ ప్రజలకే అనే నినాదంతో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వెల్లడించారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ సహా పలువురు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని ఉద్యమాన్ని అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నించిందని నాయకులు విమర్శించారు. అరెస్టులతో ఉద్యమాలు ఆగవు... పోరాటాలే సమాధానం. సింగరేణిని కాపాడే వరకు ఏఐటీయూసీ పోరాటం ఆగదు అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రెటరీ వై. రాంగోపాల్, వైస్ ప్రెసిడెంట్ రామ నర్సయ్య, అసిస్టెంట్ సెక్రెటరీ మేకల ఈశ్వర్ రావు, ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, ఆదేర్ల సురేందర్, బి.సురేందర్ రావు, శనిగరపు కుమారస్వామి, ఆడెపు రాజశేఖర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మున్నా లక్ష్మి కుమారి, మండల సీనియర్ నాయకులు జంగం మోహన్ రావు, మణుగూరు సిపిఐ మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

**-అఖిలపక్ష సమావేశంలో ఎంఎల్ఏ కోరం కనకయ్య**

**ప్రజాపక్షం/ఇల్లందు:** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని రాజస్థాన్ ఫంక్షన్ హాల్‌లో ఎస్ఐఆర్(ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ)ప్రక్రియపై ఐదు మండలాల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా ఐదు మండలాల అధికారులు ఎస్ఐఆర్ పురోగతిని వివరించగా, ఇంకా పూర్తి కాని ఎన్యుమరేషన్ ఫారాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంఎల్ఏ అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చేలా అధికారులు కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్, ఇల్లందు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ ఛైర్మన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోళ్ళ సూర్యం,



ఇల్లందు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాంమహేష్, కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, గార్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణగౌడ్, టేకులపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కినేని శ్యాంబాబు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ బంగారం, ఫైనాన్స్ సంస్థల ముఠా అరెస్ట్

**-ఇద్దరు అరెస్ట్.. పరారీలో ఒకరు...**
**-రూ 15వేల నగదు.. కారు స్వాధీనం**

**ప్రజాపక్షం/కారేపల్లి:** నకిలీ బంగారు ఆభరణాలతో బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, గోల్డ్ కొనుగోలు కంపెనీలను మోసం చేస్తున్న ముఠాను కారేపల్లి పోలీసులు అరెస్ట్ చేసినట్లు సింగరేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ నూనావత్ సాగర్ తెలిపారు. కారేపల్లి ఎస్ఐ గోపి ఆధ్వర్యంలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా, మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. దర్యాప్తులో నిందితులు రాగితో ఆభరణాలు తయారు చేసి వాటిపై బంగారు పూత పైసి అసలైన బంగారంలా చూపించి బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందడంతో పాటు గోల్డ్ కొనుగోలు సంస్థలను మోసం చేసినట్లు తేలింది. ఇల్లందు లోని ముత్తూట్ ఫైనాన్స్‌లో 52 గ్రామాల నకిలీ బంగారం తాకట్టు పెట్టి రూ 3.90లక్షలు తీసుకోవడంతో పాటు హైదరాబాద్‌లోని ఓ గోల్డ్ కంపెనీ ప్రతినిధిని మోసం చేసి రూ





5.80లక్షలు తీసుకున్నట్లు తెలిపారు. అరెస్టయిన గుగులోత్ సునీల్ కుమార్(భాగ్యనగర్, కారేపల్లి), ముందాడా రాంచదర్(కారేపల్లి)లను నేరార్జితంతో కొనుగోలు చేసిన వెర్నా కారు(టీఎస్04బీఏ2616, రూ 15వేల నగదు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చూసుకున్నారు. దారావత్ రాకేష్(సూర్యతండా, కారేపల్లి)పరారీలో ఉన్నాడని తెలిపారు. ఈ కేసులో ఇతరుల ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోందని సీఐ సాగర్ తెలిపారు. కేసును ఛేదించిన కారేపల్లి ఎస్ఐ గోపి, కామేపల్లి ఎస్ఐ శ్రీకాంత్‌లను ఆయన అభినందించారు. ప్రజలు బంగారం కొనుగోలు లేదా తాకట్టు పెట్టే ముందు స్వచ్చతను తప్పని సరిగా పరీక్షించుకోవాలని, అనుమానాస్పద లావాదేవీలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ సూచించారు.

# కేంద్ర ప్రజావ్యతిరేక విధానాలపై సమరశంఖం పూరించాలి

**- సామాన్యుల నడ్డి విరుస్తున్న ధరలు**
**- జెంజి ఉద్యమం చరిత్రలో ఓ మైలురాయి**
**- ఈ నెల 6 నుండి రాష్ట్ర వ్యాప్త ప్రజాచైతన్య యాత్రలు**
**- సెప్టెంబర్ 1న ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని**




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం/పాల్వంచ :** కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల, పట్టణ కార్యదర్శులు, ప్రజా సంఘాల జిల్లా బాధ్యుల సమావేశం శుక్రవారం పాల్వంచలోని సిపిఐ కార్యాలయం సిఆర్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యాతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ కేంద్ర పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్ల సామాన్య ప్రజలు, కార్మికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నిత్యవసరాల ధరలను అరికట్టడంలో కేంద్రం విఫలమైందన్నారు. రైతులు పండించిన పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలన్నారు. కార్మిక హక్కులను పరిరక్షించడం తో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థలో నమ్మకాన్ని పెంచేందుకు బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేశారు. జంతర్ మంతర్ వద్ద యువత చేపట్టిన పోరాటం చారిత్రాత్మక విజయమని, ప్రభుత్వ నిర్బంధాలకు బెదరకుండా ప్రజాస్వామ్యబద్దంగా పోరాడి తమ డిమాండ్లను సాధించుకున్న యువత పట్టుదలను ఆయన కొనియాడారు. దేశయువత పోరాటానికి కేంద్రప్రభుత్వం దిగిరాక తప్పలేదని జెంజి ఉద్యమం చరిత్రలో ఒక మైలురాయి అని అన్నారు. దళిత ఆదివాసీలపై జరుగుతున్న అకృత్యాలు దాడులను అరికట్టాలని పేదలకు సార్వత్రిక విద్య వైద్యం అందుబాట్లోని తేవాలని డిమాండ్ చేశారు. కేంద్ర పరిధిలోని ఈ ప్రధాన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వారిని చైతన్య పరిచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 6 నుండి 14 వరకు ప్రజా చైతన్యయాత్రలు నిర్వహిస్తున్నట్లు



చెప్పారు. అదే విధంగా సెప్టెంబర్ 1న నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా మాట్లాడుతూ సీతారామ,సీతమ్మదార ప్రాజెక్టుల ద్వారా రైతాంగానికి సాగు జలాలు అందించాలన్నారు. నిరుపేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. పాల్వంచ కేంద్రంలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాలను తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని, ఆగస్టు 6 నుండి 16 వరకు జరిగే ప్రజాచైతన్య యాత్రను జయప్రథం చేయాలన్నారు. ప్రజావ్యతిరేఖ విధానాలపై సిపిఐ ఆధ్వర్యంలో రానున్న రోజు ల్లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటిప్రసాద్ సరెడ్డి పుల్లారెడ్డి ఎస్‌డి సలీమ్ సలిగంటి శ్రీనివాస్ చంద్ర నరేంద్ర మున్నా లక్ష్మి కుమారి అడుసుమిల్లి సాయిబాబా వీశంశెట్టి పూర్ణచంద్రరావు రేసు ఎల్లయ్య వాసిరెడ్డి మురళీ ఉప్పుశెట్టి రాహుల్ కందుల భాస్కర్ దేవరకొండ శంకర్ ఎస్‌కే ఫహీమ్ మువ్వ వెంకటేశ్వర్లు ప్రజా సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు తరువాత..నిర్మాణాలు ముందే..!

**-గట్టు సింగారంలో నిబంధనలకు తూట్లు పొడుస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణం**
**-అక్రమ కట్టడాలకు అండదండలెవరో...?**
**-అధికారుల మౌనం వెనుక మర్మమేంటి..!**

**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని గట్టుసింగారం గ్రామంలో అనుమతులు లేకుండానే ఫంక్షన్ హాల్ నిర్మాణం కొనసాగుతుండటం అధికార వ్యవస్థ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. నిబంధనల ప్రకారం అనుమతులు పొంది తరువాత నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా, ఇక్కడ మాత్రం నిర్మాణం సగానికి పైగా పూర్తయిన తరువాత అనుమతుల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో అక్రమ నిర్మాణాలు కొత్త సంస్కృతిగా మారిపోయాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్థాయి అధికారులు తొలిదశలో అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవడం పనులు నిరాటంకంగా కొనసాగటం పలు అనుమానాలకు తావిస్తోంది. మొదట మౌనంగా వ్యవహరించి, తరువాత కఠినతగా వ్యవహరించడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి. ఇది మండలంలో అనుమతి లేకుండా నిర్మాణం జరుగుతున్న రెండవ ఫంక్షన్ హాల్ కావడం గమనార్హం. గత ఘటనల నుంచి అధికారులు పాఠాలు నేర్చుకోకపోవడం, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు పునరావృతమవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సాధారణ ప్రజలు చిన్న ఇంటి నిర్మాణానికే కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుండగా, భారీ వాణిజ్య కట్టడాలు మాత్రం నిబంధనలను బేఖా



తరు చేస్తూ నిర్మాణ దశకు చేరుకోవడం ప్రజల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. చట్టాలు బలహీనులకేనా..పలుకుబడి ఉన్న వారికి ప్రత్యేక మినహాయింపులున్నాయా అని గ్రామస్తులు నిలదీస్తున్నారు. అక్రమ నిర్మాణాలు పూర్తయిన తరువాత అనుమతులు ఇచ్చే సంస్కృతికి తెరదించాలని, సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**కార్యదర్శి అమరగాని ప్రసాద్ వివరణ....**

గట్టుసింగారం గ్రామంలో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణంకు అనుమతులు ఉన్నాయా అని ప్రజాపక్షం విలేకరి వివరణ కోరగా ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టు సింగారం గ్రామంలో నిర్మించే ఫంక్షన్ హాల్‌కి ఇప్పటి వరకు ఎటువంటి పర్మిషన్లు, అనుమతులు లేవని నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని, ఇంకా ఆ యొక్క నిర్మాణ పనులను అడ్డుకోవడం జరిగిందని తెలిపారు.

# నిరూపయోగంగా వెంకటాపురం బస్టాండ్..!

**- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆవేదన**

**ప్రజాపక్షం/ముదిగొండ:** మండలంలోని వెంకటాపురం గ్రామంలోని బస్టాండ్ నిర్వహణ లేక నిరూపయోగంగా మారిందని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్టాండ్ ప్రస్తుతం చెత్తాచెదారం, వరిగడ్డి నిల్వ చేసే ప్రదేశంగా మారిపోయింది. బస్టాండ్‌లో పశువులు సంచరిస్తూ ఆవాసంగా మార్చుకోవడంతో ప్రయాణికులు కూర్చోవడానికి వీలులేని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వర్షాకాలంలో మురుగునీరు, చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతూ ప్రయాణికులు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని స్థానికులు వాపోతున్నారు. గ్రామానికి వచ్చే విద్యార్థులు, వృద్ధులు ఈ బస్టాండ్‌ను వినియోగించుకోవాల్సి వస్తున్నప్పటికీ సరైన నిర్వహణ లేకపోవడం బాధాకరమని వారు పేర్కొంటున్నారు. ప్రజాధనం వెచ్చించి నిర్మించిన బస్టాండ్‌ను వెంటనే శుభ్రపరిచి, పశువులు ప్రవేశించకుండా చర్యలు



తీసుకుని, ప్రయాణికులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులు స్పందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రహదారిపైకి గోదావరి వరద

**-రాకపోకలు నిలిపివేత, లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**



**ప్రజాపక్షం/దుమ్ముగూడెం:** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దుమ్ముగూడెం మండలంలోని సున్నంబట్టి గ్రామ ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరడంతో గ్రామానికి ఇతర ప్రాంతాలతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. శుక్రవారం దుమ్ముగూడెం తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్‌రామ్ సిబ్బందితో కలిసి గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వరద ముప్పు మరింత పెరిగితే గ్రామ ప్రజలను మంగవాయి బాడవ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలిస్తామని తెలిపారు. ప్రజలు అధికారుల సూచనలు తప్పని సరిగా పాటించాలని కోరారు. వరద నీటిలోకి ఎవరూ వెళ్లకుండా మునిగిన రహదారి వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. గోదావరి నీటి ప్రవాహాన్ని ఇరిగేషన్ అధికారులు కూడా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. ఈ పరిశీలనలో రెవెన్యూ అధికారి గిరిధర్ వెంకటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి రాజేశ్వరి, సర్పంచ్ నవీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రేగా కాంతారావుపై చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**ప్రజాపక్షం/దుమ్ముగూడెం:** పినపాక మాజీ ఎంఎల్ఏ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావుపై చేస్తున్న ఆరోపణలను బీఆర్ఎస్ దుమ్ముగూడెం మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో కమిటీ నాయకులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ రేగా కాంతారావు ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. ఆయనకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేక అధికార పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలకు పాల్పడుతూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల కోసం పని చేసే నాయకులుపై నిరాధార ఆరోపణలు చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. అధికారులు శాశ్వతం కావని, వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారాలను మానుకుని ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని అధికార పార్టీ నాయకులకు సూచించారు. రేగా కాంతారావుపై నిరాధార ఆరోపణలు చేస్తే బీఆర్ఎస్ శ్రేణులు సహించబోవని హెచ్చరించారు.

## ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ అప్రమత్తం



**ప్రజాపక్షం/ఇల్లందు:** ఇల్లందు మండలంలోని కోమ్ముగూడెం, మామిడిగూడెం గ్రామాల్లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియను ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య, ఇల్లందు నియోజకవర్గ ఎస్ఐఆర్ కో ఆర్డినేటర్ రాయల నాగేశ్వరరావు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బీఎల్ఏలతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో అప్రమత్తంగా లేకపోతే ఓటరు జాబితాలో పేరు గల్లంతయ్యే ప్రమాదం ఉందన్నారు. బీఎల్ఓలతో సమన్వయంగా పని చేస్తూ, ప్రతి అర్హులైన ఓటరు వివరాలను సకాలంలో అందించాలని సూచించారు. వలస వెళ్లిన వారి ఓట్లు కూడా సొంత గ్రామాల్లో కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ఉద్యమ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఘన నివాళి



**ప్రజాపక్షం/ఇల్లందు:** ఇల్లందు పట్టణంలోని జగదాంబ సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నర్సంపేట మాజీ ఎంఎల్ఏ, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాల మౌనం పాటించి, ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ ఛైర్మన్, ఉద్యమకారులు దిండిగాల రాజేందర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ జాఫర్ హుస్సేన్, బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మూడో తరగతి విద్యార్థినిపై ఉపాధ్యాయురాలు కక్షపూరితంగా దాడి చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐఎస్ఎఫ్ ఆళ్లపల్లి మండల కార్యదర్శి తాళ్లపల్లి వినయ్ తెలిపారు. ఆళ్లపల్లి మండలంలోని ఓ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని పాయం శ్రీవల్లిపై కర్రతో, చేతితో దాడి చేయడం అమానుషమని పేర్కొన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులు గతంలో పాఠశాలలో ఉపాధ్యాయురాలు సమయపాలన పాటించడం లేదని, తరగతి గదిలో ఫోన్ వినియోగంపై అధికారులకు ఫిర్యాదు చేశారని, ఆ విషయాన్ని మనసులో పెట్టుకుని విద్యార్థినిపై దాడి చేసినట్లు ఆరోపించారు. విద్యార్థులపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హెచ్ఎం, ఎంఈఓ, డీఈఓ, జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మండల సమితి డిమాండ్ చేసింది.

# నిస్వార్థ నాయకుడు టివిచౌదరి

**సిపిఐ జిల్లా నాయకులు యర్రా బాబు**

**ప్రజాపక్షం/కొణిజర్ల :** సిపిఐ సీనియర్ నాయకులు టివిచౌదరి నిస్వార్థ నాయకుడని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా బాబు, దొండ పాటి రమేష్ అన్నారు. మండల కేంద్రం సిపిఐ కార్యాలయంలో శుక్ర వారం టివిచౌదరి వర్థంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేసిన ఆయన ప్రత్యక్షంగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడని అన్నారు. జిల్లాలో ఒక దశలో నాలుగు అసెంబ్లీ స్థానాలు గెలిపించుకో వడంలో కీలకపాత్ర పోషించాడని కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్ణ రమేష్, మండల కార్యవర్గ సభ్యులు తోట పల్లి సీతారాములు, తండు సోమయ్య, మండల గ్రామ నాయకులు రాంబాబు, నాగులు, ప్రసాద్, ఆదిరెడ్డి, రామారావు, గిరి, గోపయ్య,



వరమ్మ, కృష్ణబాబు, వెంకయ్య, మేష్, వెంకన్న తదితరులు పాల్గొ న్నారు.

# సిపిఐ నేతలపై కేసు కొట్టివేత

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఆర్టిసి ఉద్యమం సంద ర్భంగా సిపిఐ నాయకులపై పెట్టిన కేసును ఖమ్మం న్యాయ స్థానం శుక్రవారం కొట్టివేసింది. ఆర్టిసి ఉద్యమం సందర్భంగా నమోదైన ఈ కేసులో సిపిఐ నగర కార్యదర్శి ఎస్కె జాని మియా, కార్యవర్గ సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి , ఏఐటియుసి నాయకులు గాదె లక్ష్మి నారాయణ, మందా వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇటికాల రామకృష్ణ, మదుపల్లి లక్ష్మ ణ్, సుభాని, సిపిఎం నాయకులు ఎస్కె మీరా ఉన్నారు. ఉద్యమ కారుల తరుపున ఓరుగంటి శేషగిరిరావు, రాకేష్, నికిత వాదిం చారు. ఈ కేసులో ముద్దాయిగా ఉన్న మలినేని శ్యామ్ మరణించారు.



# పాఠశాల భవనాలు నిర్మించాలని కలెక్టర్‌కు ఏఐఎస్ఎఫ్ వినతి




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని 57వ డివిజన్ విక లాంగుల కాలనీ రజక వీధిలోని ప్రైమరీ పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్ర వారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మ ణ్ మాట్లా డుతూ రజక వీధిలోని పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంద న్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులు రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న రమణగుట్టలోని పాఠశాలలో ప్రస్తుతం విద్యాభ్యాసం చేస్తున్నారన్నారు. రజక వీధిలోని పాఠశాలకు నిధులు కేటాయించి భవనాన్ని నిర్మించాలని పలుమార్లు ఆ ప్రాంత వాసులకు అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేదన్నారు. రమణగుట్ట పాఠ శాలలో కేవలం నాలుగు గదులు మాత్రమే ఉన్నాయని అక్కడ సుమారు 144 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని అక్కడి విద్యార్థులకే సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2016 సంవ త్సరం నుండి రజక వీధిలోని పాఠశాలను అద్దె భవనంలోనే నడిపిస్తు న్నారని తెలిపారు. తక్షణమే నిధులు కేటాయించి రజక వీధిలోని పాఠ శాలకు సొంత భవనంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని లక్ష్మ ణ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్య వర్గ సభ్యులు వెంకీ, నాగశేషు, పవన్, గోపి పాల్గొన్నారు.

# విబిజి రాంజీ ఉద్యోగుల షట్‌డౌన్ పెన్‌డౌన్

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పే స్కేల్ అమలు, సేవా నియమాలు, పదోన్నతులు ఇతర డిమాండ్స్‌తో పాటు ఉద్యోగ భద్రతకు సంబంధించి తమకు హక్కులు కల్పించాలని విబి జీ రాంజీ ఉద్యోగులు శుక్రవారం నుంచి జిల్లా వ్యాప్తంగా పెన్‌డౌన్ షట్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విబి జీ రాంజీ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీనాయకులు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న నేటికీ పే స్కేల్ అమలు చేయడం లేదని గతంలో పలుమార్లు హామీ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేరలేదన్నారు. సర్వీసు రూల్స్, పదోన్నతులు, ఉద్యోగ భద్రత, ఇతర ఉద్యోగ హక్కులు కూడా కల్పించలేదన్నారు. ఈ పరిస్థితుల్లో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పెన్‌డౌన్ షట్‌డౌన్ కార్యక్రమాలను ప్రారంభించామని భవిష్యత్తులో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసి అధ్యక్షులు సిహెచ్ కోటయ్య, నాయకులు కిరణ్ కుమార్, డి. దీపక్, అశోక్‌రావు, సునీల్, వెంకట్రావు, నరేష్, నర్సింహారావు, రమేష్, మధన్ పాల్గొన్నారు.



# ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**-పిడిఎస్‌యు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్, బెస్ట్ అవెలబుల్ స్కూల్స్ నిధులను వెంటనే విడు దల చేయాలని పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి. మస్తాన్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని కోరుతూ పిడిఎస్‌యు ఖమ్మంజిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు. విద్యార్థులతో ప్రదర్శన వెళ్లి కలెక్టరేట్ లోకి వెళ్లేందుకు పిడిఎస్‌యు నాయకులు, విద్యార్థులు ప్రయత్నించడంతో అక్కడ ఉద్రిక్త వాతావ రణం నెలకొంది. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసిందన్నారు. ఫీజు బకాయిలు విడుదల కాక లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. పిజి, పిహెచ్‌డి ఉన్నత విద్యకు సంబంధించి నోటిఫికేషన్‌లు వచ్చాయని కౌన్సిలింగ్‌కు వెళ్లేందుకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతు




న్నారన్నారు. విద్యార్థుల ఖాతాల్లోనే ఫీజు రీయంబర్స్ మెంట్ వేస్తా మని చెప్పడం వల్ల ప్రైవేటు కళాశాల యాజ మాన్యాలు ముందే ఫీజులు కట్టాలని విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నార న్నారు. దీనితో విద్యార్థులు తీవ్ర ఆర్థిక భారానికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న రూ.10వేల కోట్ల ఫీజు రీయంబ ర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, రూ. 200 కోట్ల బెస్ట్ అవెలబుల్ స్కూల్ నిధు లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షురాలు ఈశ్వరి, కమిటీ సభ్యులు శ్రీకాంత్, యశ్వంత్, రాము, ఉదయ్ కిరణ్, చైతు, వినోద్, రాజశేఖర్, చందు, సంజయ్, వినోద్, వెంకటేష్, గాంధీ పాల్గొన్నారు.

# నిబద్ధతగల నాయకుడు బండారుపుల్లయ్య

**ప్రజాపక్షం/కొణిజర్ల :** సిపిఐ సీనియర్ నాయ కులు బండారు పుల్లయ్య నిబద్ధతగల నాయకు డని పార్టీ అభివృద్ధికి ఎంతో కృషిచేశాడని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు యర్రా బాబు, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ అన్నారు. కొణిజర్లలో బండారు పుల్లయ్య వర్థంతి కార్య క్రమం శుక్రవారం సిపిఐ నాయకులు స్వర్ణ రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతు పార్టీ పిలుపుమేరకు పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయ డంలో సఫలీకృతుడయ్యాడని పేర్కొన్నారు. గ్రామశాఖ కార్యదర్శిగా పనిచేసి గ్రామంలో పార్టీ అభివృద్ధికి కృషిచేశాడని తెలిపారు. తొలుత పార్టీ పతాకాన్ని షేక్ సైదులు ఆవిష్కరించిన ఈకా ర్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి తోటపల్లి సీతారాములు, చింతల ఆదినారాయణ, పుట్టా సత్యనారాయణ, గొడ్డుగొర్ల శ్రీను, గొడ్డుగొర్ల రాంబాబు, కొమ్మిన్ని నరసింహారావు, యర్ర శ్రీని వాసరావు, అడపా బాబు, వెంకటేశ్వర్లు, గోపాల్‌రావు, రాములు, ప్రసాద్, మల్లిఖార్జున్, వెంక న్న, ఎల్లయ్య, కేశవులు, సురేష్, బాలకృష్ణ, ఉపేందర్, లింగయ్య, కాంగ్రెస్‌పార్టీ నాయకులు చిం తల రామలక్ష్మ్మలు, ప్రసాద్, మౌలానా, సురేష్, పుల్లయ్య కుటుంబ సభ్యులుపాల్గొన్నారు.



# కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** మండల పరిధి లోని చింతగుర్తి గ్రామశాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మాజీ సర్పంచ్ తమ్మిని నాగేశ్వరరావు స్వగృహంలో సర్పంచ్ ప్రియాంక అధ్యక్షతన కాంగ్రెస్ గ్రామశాఖ సమా వేశం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షునిగా సూత కాని గోపయ్య, ప్రధాన కార్యదర్శిగా అద్దంకి ముత్తయ్య, ఉపాధ్యక్షులుగా జీడిమెట్ల వెంకటరమణ తో పాటు కార్యవర్గ సభ్యులుగా పాలెల్లి ఉపేందర్, ఆడెపు శ్రీనివాసరావు, సురభి కొండలు, మాలోత్ నరేష్, కుర్రా రామకృష్ణ, పాలెల్లి నాగేశ్వరరావు, ఆలస్యం లక్ష్మ య్య, దుంపటి వీరబాబు లను ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో గ్రామశాఖ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సూతగాని గోపయ్య కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని గోపయ్య తెలిపారు.



# ఓటర్ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఓటర్ నమోదు సద్వి నియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు 24గంటల ఎస్ ఐఆర్ మండల ప్రభాస్ అభియాన్‌లో భాగంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు మండల ప్రవాసిగా ఎర్రు పాలెం మండలం రావడం జరిగింది. మండల అధ్యక్షులు అనుమోలు సురేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఆర్‌పై మండల సమావేశం నిర్వహించారు. అనం తరం మండలంలోని బూత్‌లు సందర్శించి బిఎల్ ఓలను కలిసి ఎస్ఐఆర్ వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఎక్కువ శాతం ఓటర్ నమోదులను అభినందించారు. ఈ సందర్భంగా మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్ర మైన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐఆర్ ఖమ్మం జిల్లా కన్వీనర్ శ్యాంరాథోడ్, మండల నాయకులు నూతక్కి నర్సింహారావు, కొమ్మినేని కృష్ణారావు, దేవరకొండ కోటేశ్వరరావు, కలసాని రాంబాబు, ప్రేమ్‌కుమార్, బూత్ అధ్యక్షులు కన్నా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఓసి 3 ప్రాజెక్టును సింగరేణికి కేటాయించాలి

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ త్రీ బ్లాక్ ను సింగరేణి కంపెనీకి కేటాయించాలని తద్వారా ప్రైవేట్ కంపెనీకి కేటాయించకుండా ఆపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూని యన్ సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సత్తుపల్లిలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లా డుతూ గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో మూడు బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు సంస్థలు దక్కించుకోవడం జరిగిందని వాటిని రద్దుచేసి తాటిచెర్ల టూ బ్లాక్ ని ఇప్పటికే సింగరేణికి అప్పగించడం జరిగిందని అదేవిధంగా సత్తుపల్లి త్రీ బ్లాక్ ను సింగరేణికి అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి సంస్థ మనుగడ సాగా లంటే సింగరేణిలో వేలాదిమంది ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ లో వేలా దిమంది పనిచేస్తున్నారని సింగరేణి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం ద్వారా రాబోయే కాలంలో ఉద్యోగులు ప్రమాదంలో పడతారని, అదేవిధంగా స్థానిక యువతకు ఉపాధి లేకుండా పోతుందని వారు ఆందోళన వెల్లిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సత్తుపల్లి ఓసి త్రీ బ్లాక్ ను సింగరేణికి కేటాయించి సింగరేణి సంస్థను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి సూర్య ప్రకాష్, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సింగరేణి కాలనీ వర్కర్స్ యూనియన్ టి ఉపేంద్ర చారి, ఫిట్ సెక్రెటరీ మండల కార్య దర్శి బొగ్గు సుధాకర్, జి బాలసుబ్రమణ్యం, యాకూబ్ పాషా ,దత్తం ప్రేమ్ కుమార్, రాజేష్, శ్రవణ కుమార్, నాగేశ్వరరావు, ఈ సుధాకర్, సామంత్, సలీం ,వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# చల్లగుళ్ళకు మంత్రి తుమ్మల పరామర్శ

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** హైదరాబాద్ ఫిలిం నగర్‌లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయ కులు చల్లగుళ్ల నరసింహారావును రాష్ట్ర వ్యవసా య శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవా రం పరామర్శించారు. ఇటీవల మైనర్ శస్త్రచికిత్స చేయించుకున్న నరసింహారావు ఆరోగ్య పరిస్థితిని మంత్రి తుమ్మల అడిగి తెలుసుకున్నా రు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. అనంతరం చికిత్స అందిస్తున్న వైద్యులతో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడి, నరసింహారావు ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన అత్యుత్తమ వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఈ సందర్భంగా నరసింహారావు కుటుంబ సభ్యులు, అనుచరులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



# కుంటుపడుతున్న రెవెన్యూ పాలన..!

**ఖాళీ పోస్టులు.. సిబ్బంది కొరతతో ప్రజలకు తప్పని నిరీక్షణ**

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** గ్రామీణ ప్రజలకు అత్యంత చేరువలో ఉండే ప్రభుత్వ శాఖల్లో రెవెన్యూ శాఖ ఒకటి. భూమి సమస్యలు, ధ్రువీకరణ పత్రాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, విపత్తుల సమయంలో నష్టాల అంచనా వంటి అనేక కీలక బాధ్యతలను ఈ శాఖ నిర్వహిస్తుంది. అయితే ఖాళీ పోస్టులు, డిప్యూటేషన్‌ల కారణంగా నేలకొండపల్లి రెవెన్యూ వ్యవస్థ రోజురోజుకూ బలహీనపడుతోంది. ఫలితంగా ప్రజలకు అందాల్సిన సేవలు ఆలస్యమవుతూ, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**మంత్రి నియోజకవర్గంలోనే ఈ దుస్థితి..!**

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గం పరిధిలోని నేలకొండపల్లి తహశీల్దార్ కార్యాలయంలోనే తీవ్ర సిబ్బంది కొరత నెలకొనడం గమనార్హం. సొంత శాఖ మంత్రి సొంత నియోజకవర్గంలోనే పోస్టులు ఖాళీగా ఉండటంతో స్థానిక ప్రజలు, రైతులు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**కీలక పోస్టులు ఖాళీ.. డిప్యూటేషన్ల భారం..!**

కార్యాలయంలో అత్యంత కీలకమైన రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ), టైపిస్ట్, రెండు ఆఫీస్ సబ్ ఆర్డినేటర్ పోస్టులతో పాటు వాచ్‌మెన్ పోస్టులు నెలల తరబడి ఖాళీగా పడి ఉన్నాయి. మరోవైపు పాలనలో కీలకపాత్ర పోషించే సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో ఉన్న ఉద్యోగులు ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ఉన్న కొద్దిమంది ఉద్యోగులపైనే విపరీతమైన పనిభారం పడుతోంది. ఒకే ఉద్యోగి రెండు మూడు విభాగాల బాధ్యతలు నిర్వహించాల్సి రావడంతో దరఖాస్తుల పరిష్కారం తీవ్రంగా ఆలస్యమవుతోంది.

**అక్కరకు రాని ఆన్‌లైన్.. అవస్థలు పడుతున్న విద్యార్థులు, రైతులు**

ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, వారసత్వ మార్పులు, భూ రికార్డుల సవరణ, పట్టాదారు పాస్‌బుక్‌ల సమస్యలు, భూ వివాదాల పరిష్కారం వంటి పనుల కోసం ప్రజలు రోజుల తరబడి కార్యాలయం




చుట్టూ తిరుగుతున్నారు. సాంకేతిక సేవలు అందుబాటులోకి వచ్చినప్పటికీ, ఆన్‌లైన్ దరఖాస్తులను పరిశీలించి ఆమోదించాల్సిన సిబ్బంది లేకపోవడమే శాపంగా మారింది. అత్యవసర సర్టిఫికెట్ల కోసం కార్యాలయం వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. భూ సమస్యలు, పంట నష్టాల అంచనా, భూ సర్వేల కోసం సర్వేయర్లు, ఆర్ఐలు అందుబాటులో లేక రైతులు అల్లాడిపోతున్నారు.

**రెవెన్యూ మంత్రి పొంగులేటి చొరవ చూపాలి..!**

ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలంటే తహశీల్దార్ కార్యాలయంలోని ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే డిప్యూటేషన్‌పై వెళ్లిన వారిని వెంటనే రద్దు చేసి మాతృ కార్యాలయానికి రప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి నేలకొండపల్లి తహశీల్దార్ కార్యాలయంలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి రెవెన్యూ శాఖను బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యాలయంలో సిబ్బంది కొరత ఖాళీల విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని త్వరలోనే కాలనీ భర్తీ చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూస్తామని నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ తెలిపారు.

# కుంగిన బిటి రోడ్డు..!

**-ఇబ్బందులు పడుతున్న ప్రజలు,**
**-వాహనదారులకు ఒళ్ళు హూనం**

**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని తెలగవరం, మర్లపాడు, అడ్డరోడ్డు నుండి పోయే రహదారిలో బీటి రోడ్డు కుంగి వాహనదారులకు ద్విచక్ర వాహనదారులకు, భారీ వాహనదారులకు ఒళ్ళు హూనం తోపాటు అకస్మాత్తుగా, కొత్తగా వచ్చే వారికి గాయాలపాలై వెళ్తున్నారు. పోచవరం, చిన్న కోరుకొండి మధ్యలో ఉన్న అడ్డ రోడ్డు వద్ద మోరి పగిలిపోయి కుంగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలగవరం, మర్లపాడు గ్రామాల ప్రజలు నిత్యం కల్లూరు, మధిర ఇతర ప్రాంతాల కు అవసరాల నిమిత్తం వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. అకస్మాత్తుగా ఏదో ఆలోచనలో ఉండి వాహనం స్పీడుగా పోతే కాళ్లు చేతులు ఇరిగినట్లే అని ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకుం టున్నారు. కొత్త వారి కైతే నరకం తప్పదు అంటూ ఒకరినొకరు అనుకుంటున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వారు బంధువుల ఇండ్లకు వెళ్లే సమయంలో ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొంటున్నారు .ఈ సమస్యను తీర్చాలని మండల పంచాయతీరాజ్ అధికారిని కోరుతున్నారు. పంచా



యతీరాజ్ రాజాను వివరణ కోరగా తెలగవరం, మర్లపాడు,ఆయా గ్రామాల సర్పంచుల, పాలకవర్గం, గ్రామాల కార్యదర్శుల, తీర్మానాలతో పాటు ఎంపీడీవోతో చర్చించి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తానని వారు వివరించారు.

## పీహెచ్‌సీలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/దుమ్ముగూడెం:** తెలంగాన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మంత్రి నివాసంలో టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా దుమ్ముగూడెం మండలం ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు. మండలంలోని అనేక గ్రామాల ప్రజలు కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ వారానికి మూడుసార్లు భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి డయాలసిస్ చేయించుకోవాల్సి వస్తోందని, ములకపాడులో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తే రోగులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-వరద ప్రవాహాలు, చెరువులు, కుంటల వైపు వెళ్లొద్దు**
**-అత్యవసర సమయంలో 100కు సమాచారం ఇవ్వండి**
**-ఎస్ఐ మేడ ప్రసాద్**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో బూర్గంపాడు మండలంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ మేడ ప్రసాద్ సూచించారు. శుక్రవారం ఆయన ప్రజాపక్షంతో మాట్లాడుతూ వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా వరద ప్రవాహాలు ఉన్న ప్రాంతాలు, చెరువులు, కుంటలు, వాగుల వద్దకు ఎవరూ వెళ్లరాదని హెచ్చరించారు.

**అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమాచారం ఇవ్వాలి...**

వరద ప్రభావం ఉన్న ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు. అత్యవసర సహాయం కోసం 100 నంబర్‌కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని సూచించారు.

**పునరావాస కేంద్రాలకు తరలేందుకు సహకరించాలి...**

వరద ప్రభావం పెరిగే అవకాశం ఉన్న ప్రాంతాల ప్రజలు ముందస్తుగా అప్రమత్తమై అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులు ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాలకు తరలివెళ్లేందుకు సహకరించాలని ఎస్ఐ కోరారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, వరద పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## పోలీసుల సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి :** కాచనపల్లి గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల రక్షణకు పోలీసులు అందిస్తున్న సేవలు అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పరిధిలోని బాటన్నగర్ వద్ద ప్రమాదకరమైన మూలమలుపుల వద్ద ఆర్‌ఎంబీ సహకారంతో పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం పట్ల వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఈ బోర్డులు ప్రయాణికులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. అయితే బాటన్నగర్ నుంచి మామకన్ను వరకు ప్రధాన రహదారిపై మరికొన్ని ప్రమాదకర మలుపులు ఉన్నందున, ప్రమాదాల నివారణకు మరో 10 నుంచి 20 వరకు రెడ్/వైట్ రిఫ్లెక్టర్ బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, మండల ప్రజలు, ఆదివాసులు, వివిధ సంఘాల నాయకులు కోరుతున్నారు. చీకటి వేళల్లో వాహనదారులకు మార్గం స్పష్టంగా కనిపించేలా భద్రతా బోర్డులు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు తగ్గుతాయని, ఈ విషయంలో ఆర్ఎంబీ అధికారులు, దాతలు, సంబంధిత శాఖలు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

## బురద రోడ్డుపై నిలబడి కాలనీవాసుల నిరసన



**ప్రజాపక్షం/చండ్రుగొండ:** తిప్పనపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం(కేసీఆర్ కాలనీ)లో అంతర్గత రోడ్డు బురదమయంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదని నిరసిస్తూ కాలనీవాసులు శుక్రవారం బురద రోడ్డుపై నిలబడి ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ఏడాది నుంచి రోడ్ల సమస్యతో పాటు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఓట్లు వేయలేదంటూ కొందరు బెదిరించడం సరికాదని, తాము ఏ పార్టీకి ఓటు వేశామో నిర్ణయించే హక్కు ఎవరికీ లేదని అన్నారు. అధికారులు సమస్యలపై స్పందించకపోతే పంచాయితీ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసనలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇల్లు పచ్చదనంతో కళకళలాడాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** ప్రతీ ఇల్లు పచ్చదనంతో కళకళలాడాలని ఆచార్లగూడెం పంచాయతీ సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ సూచించారు. మండలం లోని ఆచార్లగూడెం పంచాయతీలో శుక్రవారం హరితహారం లో భాగంగా ప్రతీ ఇంటికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామం అంతా పచ్చదనంతో నిండాలన్నారు. ఇళ్లకు అందించిన మొక్కలను ప్రతీ ఒక్కరూ నాటటమే కాకుండా వాటని సంర క్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం ను అందించేందుకు చెట్ల ను పెంచాలని సూచించారు. రహదారుల వెంట కూడ ఇరువైపులా మొక్కలు నాటి పచ్చని తివాచీ పరిచినట్లు గా ఉండేలా కార్యచరణ ను రూపొందించాలని సూచించారు. హరితహారం కార్యక్రమం కు పాలకవర్గం తో పాటు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు డివిజన్ ఆత్మా కమిటి మాజీ చైర్మన్ మృతి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** పాలేరు డివిజన్ ఆత్మా కమిటి మాజీ చైర్మన్ జోగుపర్తి వీరభద్రయ్య (85) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడు కు కుమారుడు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం గ్రామానికి చెందిన వీరభద్రయ్య మృతి పట్ల పలువురు సంతాపం ను ప్రకటించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, యూత్ కాంగ్రెస్ రాష్ట్రకార్యదర్శి జెర్రిపోతుల అంజని, మేకల వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి రాజేష్. జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు సంతాపం ను ప్రకటించారు.

## మునిగిన పర్ణశాల నారచీరల ప్రాంతం

**-సీతవాగు ఉధృతితో జలదిగ్బంధం**
**-నిరాశగా వెనుదిరుగుతున్న భక్తులు**



**ప్రజాపక్షం/దుమ్ముగూడెం:** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుండగా, పర్ణశాల పుణ్యక్షేత్రంలోని చారిత్రాత్మక నారచీరల ప్రాంతం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. గోదావరి వరదతో పాటు సీత వాగు ఉప్పొంది ప్రవహించడంతో నారచీరల ప్రాంతం జలదిగ్బంధంలో చిక్కుకుంది. దీంతో శ్రీ సీతారామ చంద్ర స్వామిని దర్శించుకునేందుకు పర్ణశాలకు వచ్చిన భక్తులు నారచీరల ప్రాంతాన్ని సందర్శించే అవకాశం లేక నిరాశగా వెనుదిరుగుతున్నారు. గోదావరి ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో భక్తులు, పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయండి

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశం**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం అధికారులను ఆదేశించారు. భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో హైదరాబాద్‌లో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చరవాణి ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా గంట గంటకు గోదావరి ప్రవాహం పెరుగుతుందని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి తెలిపారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. మరో రెండు మూడు రోజులు గోదావరి నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# వందశాతం డిజిటలైజేషన్ పూర్తి చేసిన తొలి మండలంగా సత్తుపల్లి

**తహశీల్దార్ పున్నం సత్యనారాయణ**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో సత్తుపల్లి మండలం జిల్లాలోనే తొలి స్థానంలో నిలిచి మరో సారి తన ప్రత్యేకతను చాటుకుంది. మండల పరిధిలోని 76 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన మొత్తం 65,488 మంది ఓటర్ల వివరాలను పరిశీలించి, మరణించిన వారు, శాశ్వతంగా చిరునామా మార్చుకున్న వారు, ఒకటి కంటే ఎక్కువ ఓటు హక్కు కలిగిన వారు తదితర కారణాలతో సుమారు 7,500 మంది ఓటర్లను మినహాయించి, మిగిలిన అర్హులైన ఓటర్లందరి వివరాలను 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేశారు.ఈ విజయంతో సత్తుపల్లి మండలం జిల్లాలోనే మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా మండల తహశీల్దార్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఏఈఆర్ఓ) పున్నం సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఘనత సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఏఎల్ఎంటీ మధు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లు, వాలంటీర్లు, వివిధ రాజకీయ పార్టీల బీఎల్‌ఏలు అందరికీ అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరి సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా పనిచేయడం వల్లే ఈ లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేసి జిల్లాలో ఆదర్శ మండలంగా నిలవగలిగామని ఆయన పేర్కొన్నారు.

# పశువుల షెడ్ల బిల్లులు ఎప్పుడిస్తారు..?

**-గ్రామసభలో లబ్దిదారుల ఆగ్రహం**
**-ఇంకుడు గుంతలు తీయలేమంటూ రైతుల స్పష్టం**
**-బోర్లకు సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**
**-సాగునీటి విడుదలపై స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్**






**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం విప్పలమడక గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో రైతులు, లబ్దిదారులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రెండేళ్ల క్రితం నిర్మించిన పశువుల షెడ్లకు ఇప్పటికీ బిల్లులు చెల్లించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ఇతర మండలాల్లో బిల్లులు విడుదల చేసినప్పటికీ వైరా మండలంలో మాత్రం ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించారు. వెంటనే బిల్లులు చెల్లించకపోతే శాంతియుత ఆందోళన చేపడతామని హెచ్చరించారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ మేడా హేమియా చక్రపాణి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో అధికారులు రైతులను పొలాల్లో ఇంకుడు గుంతలు తీయాలని కోరగా, రైతులు అందుకు అభ్యంతరం వ్యక్తం చేశారు. వివిబిసి రాంజీ పథకం క్రింద ఇంకుడు గుంతలు తవ్వడం వలన కుంటల్లోని నీరు తగ్గి పంటలకు ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు. దానికి బదులుగా ఆ పథకంలో మంజూరయ్యే నిధుల్లో 70% సబ్సిడీని బోర్లు తవ్వేందుకు ఇవ్వాలని కోరారు. దీంతో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా వైరా రిజర్వాయర్ నుంచి ఆయకట్టు రైతులకు సాగునీరు ఎప్పుడు విడుదల చేస్తారో ప్రభుత్వం, సాగునీటి శాఖ స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేడా హేమియా చక్రపాణి మాట్లాడుతూ గ్రామంలో బహిరంగ మలవిసర్జన నిషేదమని, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. భారీ ట్రాక్టర్లను గ్రామ రహదారులపై నడపవద్దని సూచించారు. గత గ్రామసభ నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల సహకారంతో సుమారు రూ.12లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్‌శాఖ మంజూరు చేసిన రూ.6.50లక్షలతో పది రోజుల్లో కొత్త మిడిల్ పోల్స్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అనంతరం గ్రామంలో 100% ఓటర్ల వివరాలను ఆన్‌లైన్ చేసిన బిఎల్‌వోలు బూర్గు శైలజ, తేల్లూరి కృష్ణవేణిలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ఉప సర్పంచ్ బూర్గు లూర్ధమ్మ, మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలను పోలీసులు ఛేదిస్తారా.!

**- సుగుణమ్మ హత్యకు ముందు జరిగిన చోరీ ఘటనపై పలు అనుమానాలు**



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం:** మండలంలో వరుస దొంగతనాలు, హత్య ఘటనలు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా చెన్న సుగుణమ్మ హత్యకు ముందు జరిగిన ఓ చోరీ ఘటన ప్రస్తుతం పలు అనుమానాలకు తావిస్తోంది. తిరుమలాయపాలెం మండలం తిమ్మక్కపేట గ్రామానికి చెందిన వాలూరి వీరయ్య తెలిపిన వివరాల ప్రకారం జూలై17 మధ్యాహ్నం తిరుమలాయపాలెం సహకార బ్యాంకు నుంచి రూ.20వేలు నగదు డ్రా చేసుకుని, తన టీవీఎస్ ద్విచక్ర వాహనాన్ని రిపేరు చేయించేందుకు పిండిప్రోలు వెళ్లారు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో గోపాలపురంతెట్టెలపాడు క్రాస్ రోడ్ దాటి నర్సరీ సమీపానికి చేరుకోగానే ఇద్దరు వ్యక్తులు తన వాహనాన్ని వెంబడించారని తెలిపారు. వాహనం వెనుక చక్రం సరిగా లేదని, కిందపడే ప్రమాదం ఉందని నమ్మించి ఆపించిన అనంతరం, తన జేబులో ఉన్న రూ.20వేలు నగదు, కొత్త సెల్‌ఫోన్ తీసుకుని పరారైనట్లు వీరయ్య పేర్కొన్నారు. అదే రోజు అర్ధరాత్రి అనంతరం చెన్న సుగుణమ్మ హత్య జరగడం స్థానికంగా పలు అనుమానాలకు దారి తీసింది. అయితే ఈ రెండు ఘటనలుకు సంబంధం ఉందా.? లేదా! అన్నది ఇప్పటివరకు అధికారికంగా నిర్ధారణ కాలేదు. అ నేపథ్యంలో పూర్తిస్థాయి ధర్యాప్తు నిర్వహించి, వాస్తవాలను వెలికితీయాలని స్థానికులు కోరుతున్నారు. మండలంలో వరుసగా జరుగుతున్న చోరీలు, దొంగతనాలతో మహిళలు, వృద్ధులు ఒంటరిగా బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. వరుస నేర ఘటనల వెనక ఉన్న నిందితులను త్వరితగతిన గుర్తించి చట్టం ముందు నిలబెట్టాలని, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేలా పోలీసులు చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అదేరోజు వాలూరి వీరయ్య పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాధు చేసినట్లు వెల్లడించాడు.

# పెద్ది మృతి పట్ల పలువురు సంతాపం



**ప్రజాపక్షం/ఖమ్మం :** బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ శాసన సభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపట్ల పలువురు తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సుదర్శన్ రెడ్డి మృతితో పేద ప్రజలు తమ పక్షాన పని చేసే ఒక నాయకున్ని కోల్పోయామని, బిఆర్ఎస్ పార్టీ సైతం ఒక నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోయిందని ఆయన మృతి తెలంగాణ రాజకీయాలకు తీరని లోటన్నారు. సంతాపం తెలియజేసిన వారిలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు తాతా మధు, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య తదితరులు ఉన్నారు.

# పాఠశాలలో ఉచిత అల్పాహార పథకం



**ప్రజాపక్షం/మధిర:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, విద్యాభివృద్ధికి ప్రాధాన్యతమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత అల్పాహారం పథకాన్ని యూపిఎస్ కృష్ణాపురం పాఠశాలలో గ్రామ సర్పంచ్ భూక్యా నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సునీత ఆధ్వర్యంలో ప్రారంభించారు. మధిర మార్కెట్‌యార్డ్‌లో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా హరే కృష్ణ చారిటబుల్ ఫౌండేషన్(ఇస్కాన్) సహకారంతో విద్యార్థులకు ప్రతిరోజు పరిశుభ్రమైన, నాణ్యమైన, పోషకాహారంతో కూడిన ఉచిత అల్పాహారం అందజేస్తున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థి ఆరోగ్యవంతంగా ఎదిగి విద్యలో రాణించాలనే క్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ అల్పాహార పథకం వలన విద్యార్థుల్లో ఏకాగ్రతపెరిగి విద్యా ఫలితాలు మెరుగుపడతాయని తెలిపారు. తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, ఉప సర్పంచ్ కొత్తపల్లి నరసింహారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేల్పుల చెంచయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోచేపల్లి శంకర్‌రావు, ఫీల్డ్ అసిస్టెంట్ బుర్రి ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటిని పంటకుంటలు, ఇంకుడు గుంతల ద్వారా భూగర్భంలోకి ఒడిసిపట్టాలి



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'జల సిరి' కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేసి, వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందిచాలని జిల్లా పంచాయతీ రాజ్ అధికారి జి.వినోద్ కుమార్ సూచించారు. మండలంలోని ఏలువారిగూడెం, మేకలతండా, పిండిప్రోలు గ్రామ పంచాయతీలను శుక్రవారం ఎంపీడీఓ ఎస్.కే.సిలార్ సాహెబ్‌తో కలిసి సందర్శించి సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమావేశమై మాట్లాడారు. జలసిరి కార్యక్రమం అమలుపై పలు కీలక సూచనలు చేశారు. ప్రతీ గ్రామంలో వర్షపు నీటిని నిల్వ చేయాలని, ప్రతీ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంటలు తవ్వి వర్షపు నీటిని భూగర్భంలోకి ఒడిసి పట్టేలా ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. భూగర్భ జలాల మట్టం పెరగడం వల్ల భవిష్యత్‌లో తాగునీటి, సాగునీటి సమస్యలు తగ్గుముఖం పడతాయని సూచించారు. ప్రతీ గ్రామ పంచాయతీ జలసంరక్షణ చర్యలను ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి చామకూరి రాజు, దేవరం దేవేందర్ రెడ్డి, ఎంపీఓ మీరా, పంచాయతీ కార్యదర్శులు మాధవి, స్నేహలత, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

# నీటి పారుదల అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నీటిపారుదల అభివృద్ధి నేలకొండపలి సబ్ డివిజన్ లో పనులను శరవేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సబ్ డివిజన్ డీఈఈ జె.పొట్టయ్య పేర్కొన్నారు. మండల కేంద్రం లోని సబ్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెరువుమాధారంలో రూ40 లక్షలుతో తూముల వద్ద, ఆచార్లగూడెం లో కెనాల్ కల్వర్టు కు రూ.3.8 లక్షలు, ఆరెగూడెం కెనాల్ కు రూ.6.48 లక్షలు, బుద్దారం తూములు మరమ్మతుల కు నిధులు పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి అయినట్లు తెలిపారు. పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. సబ్ డివిజన్ లో కొత్తగా చెరువుమాధారం 1.2 ఎత్తిపోతుల పథకం కు నిధులు మంజూరైనట్లు తెలిపారు. మొదటి పథకం కు రూ.3.82 లక్షలు. రెండో పథకం కు 3.33 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం ఇరిగేషన్ లష్కర్స్, సిబ్బందితో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలువ కట్టలపై చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని సూచించారు. వర్షాలు సమృద్ధిగా పడితే...నీరు వచ్చే అవకాశం ఉందన్నారు..అందుకు ముందే కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మంగాపురంతండా మేజర్ కాలువ కట్ట పైప్రతీ ఒక్కరూ సిబ్బంది షెడ్యూల్ ప్రకారం కంప చెట్లు తొలిగించే పనులు చేపట్టాలని సూచించారు. విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఏఈ లు నరేష్, రుత్విక్, సిబ్బంది పాల్గొన్నారు.